క్లుప్తంగా

ఇంటింటికీ తాగునీరు అందించడమే లక్ష్యం



రెడ్డి శాంతి, ఎమ్మెల్యే, పాతపట్నం

ఎల్.ఎన్.పేట: పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వంశధార నుంచి ఉద్దానానికి తాగునీరు అందించేందుకు ప్రభుత్వం ఇదివరకే రూ.700 కోట్లు విడుదల చేసిందన్నారు. ఇందులో భాగంగా పాతపట్నం నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.265 కోట్లు మంజూరైందన్నారు. వంశధార తాగునీరు అందించేందుకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. జనవరి చివరినాటికి పనులు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోవటం గొప్ప విషయంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జగనన్నకు అండగా నిలవాలని కోరారు.

గిరిజన హక్కులపై అవగాహన

మెళియాపుట్టి: గిరిజనుల హక్కులను తప్పకుండా తెలుసుకోవాలని కొత్తూరు వెలుగు అసోసియేషన్ సభ్యులు నాగరాజు అన్నారు. మండలంలోని చందనగిరి గ్రామంలో గిరిజన హక్కులపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గిరిజన ప్రజలకు పోడు పట్టాలు పొందడం, అటవీ హక్కుల గూర్చి, చిల్లర ఫలసాయం, చేపలు పట్టుకునే హక్కుల గూర్చి తెలియజేశారు. హక్కుల కోసం దరఖాస్తులు ఎలా చేసుకోవాలో తెలిపారు. అసోసియేషన్ సభ్యులు జగన్నాథం, చిరంజీవి, పలువురు మొబలైజర్స్, గిరిజనులు ఉన్నారు.

ముగిసిన జోనల్ క్రీడా పోటీలు



బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మెళియాపుట్టి: మండలంలోని పెద్దమడి గిరిజన సంక్షేమ పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న జోనల్ మీట్ క్రీడా పోటీలు శుక్రవారంలో ముగిశాయి. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, రన్నింగ్, లాంగ్‌జంప్, చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 21 పాఠశాలల నుంచి 110 మంది బాలికలు, 304 మంది బాలురు పాల్గొన్నారు. మెళియాపుట్టి జెడ్పీటీసీ సభ్యుడు ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఆదినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు యు.బాలరాజు, పరశురాంపురం సర్పంచ్ ప్రసాదరావు పాల్గొని ప్రసంగించారు. విజయం సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. విద్యార్థినులు చేసిన గిరిజన సంప్రదాయ నృత్యాలు అలరించాయి. ఎంఈఓలు దేవేంద్ర రావు, పద్మనాభరావు, హెచ్‌ఎం రేణుకేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరామర్శ..



ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మామిడి శ్రీకాంత్

పాతపట్నం: మండలంలోని కొదూరు పంచాయతీ సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు, ఎంపీటీసీ కొప్పల గీత అత్త ఆదిలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శుక్రవారం సూర్యనారాయణపురం గ్రామానికి వెళ్లి ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే ఎ.ఎస్.కవిటి గ్రామానికి చెందిన అంపోలు చిరంజీవులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ గ్రామానికి మామిడి శ్రీకాంత్ వెళ్లి చిరంజీవులును పరామర్శించారు. నాగరాజు, గోపాల్, సతీష్, రమణమూర్తి ఉన్నారు.

బహుమతుల ప్రదానం



జలుమూరు బహుమతులు అందజేస్తున్న ధర్మాన కృష్ణచైతన్య

జలుమూరు: ప్రతిభ ఉన్న విద్యార్థులకు గుర్తింపు ఉంటుందని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు, టీసీ జోనల్ ఇన్‌చార్జి ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. కరవంజ మోడల్ స్కూల్‌లలో జుత్తు కృష్ణారావు మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వహించిన గణిత పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో కె.అక్షయ్(పోలాకి), బి.పూజ (పోలాకి), పి.శ్రావణి (బుడితి) నిలిచారు. ఎంపీపీ గోపి, సర్పంచ్ నేతాజీ, ప్రిన్సిపాల్ గణేష్ పట్నాయక్ పాల్గొన్నారు.

మెరిసిన విద్యార్థులు

సారవకోట: జలుమూరు మండలంలో నిర్వహించిన గణిత ప్రతిభ పరీక్షల్లో మండలంలోని చీడిపూడి ప్రథమిక పాఠశాల విద్యార్థులు మెరిశారు. సాయి నితిన్ 98 మార్కులతో, తంగి నిరోష 90 మార్కులతో ప్రతిభ కనబర్చారు. హెచ్‌ఎం పాటోజు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు.



పొందూరు: తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆకట్టుకున్న రంగవల్లిక



పాతపట్నం: కాగువాడలో ఎంజేపీపీఆర్ పాఠశాలలో మ్యాథ్స్ డే ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



నరసన్నపేట: నడగాం ఎంపీయూపీ స్కూల్లో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న హెచ్‌ఎం వి.శ్రీదేవి, ఉపాధ్యాయులు



ఎల్.ఎన్.పేట: లక్ష్మీనర్సుపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

గణిత మేధావి రామానుజన్



సారవకోట: అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత సూత్రాలతో రంగవల్లిక వేస్తున్న విద్యార్థులు



కొత్తూరు: గులివిందలపేట ఎంపీపీ పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

గణిత మేధావి, శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో రామానుజన్ విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. గణితం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. గణిత పరికరాలు, గణాంకాలను విద్యార్థులు ప్రదర్శించారు. గణితంపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జలుమూరు: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ బి.మాధవరావు



నరసన్నపేట: సత్యవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



హిరమండలం: కేజీబీవీ విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ప్రత్యేకాధికారి కృష్ణవేణి



సరుబుజ్జిలి: పురుషోత్తపురం పాఠశాలలో రామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గుల్లవానిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పోలాకి(నరసన్నపేట): అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పోలాకి మండలం గుప్పెడిపేట సచివాలయం పరిధిలోని గుల్లవానిపేటలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా జరుగుతున్నాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామన్నారు. టీడీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. గతంలో టీడీపీ పాలన చూశామని, మళ్లీ అలాంటి పాలన వద్దన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగి నాయుడు, పార్టీ నాయకులు కణితి కృష్ణారావు, కణితి సత్తిబాబు, లండ ఎర్రయ్య, వారాధి మోహన్ రావు, తులే పైడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు గుప్పడిపేటలో

పోలాకి మండలం గుప్పడిపేటలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు శుక్రవారం తెలిపారు. ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ హాజరవుతారన్నారు. ఉదయం ఏడు గంటల నుంచి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

అన్నదమ్ములకు ప్రభుత్వ ఉద్యోగాలు



కొల్ల అజయ్‌కుమార్ (గ్రూప్-డి)



కొల్ల జగదీష్ (ఎస్‌ఐ)

సరుబుజ్జిలి: బూర్జ మండల పెద్దపేట పంచాయతీ పరిధి నీలాపురం గ్రామానికి (గిరడపేట) చెందిన అన్నదమ్ములు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఎస్‌ఐ ఫలితాల్లో కొల్ల జగదీష్ 256 మార్కులు సాధించి జోన్ వన్‌లో ఎస్‌ఐ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. కొల్ల అజయ్‌కుమార్ రైల్వే గ్రూప్-డి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి ఉద్యోగం సాధించాడు. వీరి తండ్రి కృష్ణారావు వ్యవసాయ కూలీ, తల్లి శ్రీదేవి అంగన్‌వాడీ కార్యకర్తగా పనిచేస్తున్నారు. అన్నదమ్ములకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు అభినందలు తెలియజేశారు.

ఘన స్వాగతం



నాగమణికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఎల్.ఎన్.పేట: ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో ఎస్సైగా ఎంపికైన పెద్దకోట గ్రామానికి చెందిన బమ్మిడి నాగమణికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కాకినాడలో కోచింగ్ తీసుకుంటున్న నాగమణి శుక్రవారం స్వగ్రామానికి వచ్చారు. నాగమణితోపాటు తల్లి దండ్రులు సింహాచలం, కొండమ్మలను బంగారు సంతోషి సంస్థల సభ్యులు వైశ్యరాజు చంద్రశేఖర రాజు, ఒడియా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజి పాణిగ్రహి, కాగాన సిమ్మడు అభినందించారు.

రెండో ప్రయత్నంలో విజయం



విజయ్‌కుమార్

సారవకోట: మండల కేంద్రానికి చెందిన బైరి విజయ్‌కుమార్ బుధవారం విడుదలైన ఎస్‌ఐ ఫలితాలలో ఏపీఎస్‌పీ ఆర్‌ఎఫ్ ఎస్‌ఐగా ఎంపికైయ్యాడు. 10వ తరగతి వరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నాడు. బీఎస్సీ కంప్యూటర్స్ పూర్తి చేసి 5 ఏళ్లుగా ఎస్‌ఐ పరీక్షల కోసం సిద్ధం అవుతున్నాడు. తొలి ప్రయత్నంలో విఫలయ్యాడు. రెండో ప్రయత్నంలో విజయం సాధించాడు. తల్లిదండ్రులు షణ్ముఖరావు, నానెమ్మ. పేద కుటుంబానికి చెందిన వారైనప్పటికీ కష్టపడి చదించారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన



నరసన్నపేట: మాకివలసలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



జలుమూరు: కరవంజలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నరసన్నపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. మండలంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు శుక్రవారంతో ముగిశాయి. శుక్రవారం మాకివలస సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాన్ని ఎంపీడీఓ మధుసూదనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏపీకి జగనే ఎందుకు సీఎంగా కావాలో ప్రజలకు వివరించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఎంపీటీసీ యాళ్ల అప్పలనాయుడు, సర్పంచ్ మోహనరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు బుద్దల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కరవంజలో..

జలుమూరు: కరవంజలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఎంపీపీ వాన గోపి, అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అరుణ్‌కుమార్ సేవలకు గుర్తింపు



సీఎం జగన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న అరుణ్‌కుమార్

ఆమదాలవలస రూరల్: పట్టణంలోని సోషల్ సర్వీస్ అరుణోదయ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు, చర్చి పాస్టర్ గరికి అరుణ్ కుమార్‌కి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో సోషల్ సర్వీస్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును విజయవాడలో గల ఇందిరాగాంధీ మున్సిపల్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో బుధవారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా సామాజిక, సాంఘిక, ఆధ్యాత్మిక, ఉపాధి కార్యక్రమాలు, మహిళా సాధికారత మెడికల్ అండ్ హెల్త్ ఎన్విరాన్మెంట్, చిల్డ్రన్ డెవలప్‌మెంట్, యూత్ అవేర్నెస్ ప్రోగ్రామ్స్, నిరుపేదలకు సాయం వంటి కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రభుత్వం గుర్తించి 2023 సంవత్సరానికి ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డు, నగదు ప్రోత్సాహకాన్ని అందజేసినట్లు తెలిపారు. స్థానిక నాయకులకు, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

వైకుంఠ ఏకాదశికి ఆలయాల ముస్తాబు

ఆమదాలవలస రూరల్: ధనుర్మాసం సందర్భంగా శనివారం నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి పూజలకు పట్టణ, మండలంలో గల వైష్ణవ ఆలయాలను ప్రత్యేక అలంకరించారు. స్వామివారికి ప్రత్యే పూజలు నిర్వహించడంతోపాటు ఉత్తర ద్వారం మార్గాన భక్తులకు దర్శన భాగ్యం కల్పించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పట్టణంలో గల సత్యనారాయణస్వామి, లక్ష్మీనారాయణస్వామి, వెంకటేశ్వరస్వామి ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు.

నేడు ముక్కోటి ఏకాదశి పూజలు

హిరమండలం: స్థానిక అంగూరు వీధిలో గల రమాసత్యనారాయణ స్వామివారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార ప్రవేశం) వేడుకలు శనివారం వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. వేకువజాము 2 గంటలకు సుప్రభాత సేవ, 4 గంటలకు క్షీరాభిషేకం, 5 గంటలకు శ్రీవారి గరుడవాహన సేవ, మాఢ వీధుల తిరువీధి, ఉదయం 6 గంటలకు వైకుంఠ ఉత్తర ద్వార ప్రవేశం , 5 గంటల వరకు సర్వదర్శనం ఉంటాయన్నారు. సాయంత్ర 6 గంటలకు శ్రీవారి పుష్పయాగం, దివ్యహారతి, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.

విద్యారంగంలో డిజిటల్ విప్లవం



సరుబుజ్జిలి: ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న తమ్మినేని చిరంజీవినాగ్



ఎల్.ఎన్.పేట: విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

సరుబుజ్జిలి: విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ అన్నారు. మండలంలోని కొత్తకోట జెడ్పీ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులకు శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు సురవరపు సింహాచలం, పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మూడడ్ల రమణ, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, పున్నపురెడ్డి తవిటినాయుడు, హెచ్‌ఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

తోలాపిలో..

పొందూరు: తోలాపి జెడ్పీహెచ్‌ఎస్‌లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్ శుక్రవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. పార్టీ మండల కన్వీనర్ పప్పల రమేష్‌కుమార్, పప్పల అన్నాజీ, సర్పంచ్ పప్పల చిన్నమ్మాయమ్మ, ఎంఈఓ పీవీ రామరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దబ్బపాడులో..

ఎల్.ఎన్.పేట: దబ్బపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎంపీటీసీ సభ్యురాలు పల్లి జయలక్ష్మి శుక్రవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు.నాడు-నేడు పథకంతో పాఠశాలల రూపురేఖలు మారిపోయాయన్నారు. పాఠశాల హెచ్‌ఎం నక్క రామారావు, మాజీ సర్పంచ్ జమ్మి మోహన్ రావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముద్దాడ లక్ష్మణరావు, పిర్ల సీతారాం తదితరులు పాల్గొన్నారు.

‘ఆడుదాం ఆంధ్రా’ విజయవంతం చేయాలి

ఆమదాలవలస రూరల్: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ ఎస్.వాసుదేవరావు సూచించారు. ఈ నెల 26 నుంచి నిర్వహించనున్న ఈ కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులకు శుక్రవారం పలు సూచనలు చేశారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలు గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ సచివాలయం నుంచి క్రీడా పోటీలు నిర్వహించాలన్నారు. ఆటల కోసం నాణ్యమైన కిట్లును సిద్ధం చేయడం జరిగిందన్నారు.

- నరసన్నపేట: గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు అన్ని స్థాయిల్లో విజయవంతం చేయాలని ఎంపీపీ ఆరంగి మురళి కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, స్కూల్ పీడీలతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ మధుసూదనరావు మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి క్రీడా పోటీలు సచివాలయ స్థాయి నుంచి ప్రారంభం అవుతాయన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, ఈఓపీఆర్డీ రామకృష్ణారావు, ఎంఈఓ శాంతారావు పాల్గొన్నారు.

● ఆ నలుగురు..



అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

హిరమండలం: అయినవారు ఉన్నా.. ఎవరూ అందుబాటులో లేకపోవడంతో ఓ వృద్ధుడు వృద్ధాశ్రమంలో చేరాడు. అనారోగ్యంతోపాటు వయోభారంతో శుక్రవారం మృతిచెందాడు. ఆశ్రమ నిర్వాహకులే అంత్యక్రియలు పూర్తిచేశారు. హిరమండలంలోని ప్రేమసాయి వృద్ధాశ్రమంలో గులుమూరు జగన్నాథరావు (76) మృతిచెందారు. ఆశ్రమ సమన్వయకర్త సాయిబాబా ఆధ్వర్యంలో వంశధార తీరంలో అంత్యక్రియలు పూర్తిచేశారు. స్థానిక యువకులు బి.సురేష్, లంక రామారావు, పతివాడ అప్పలనాయుడు, తలే రాంబాబు, తత్తడపూడి సాయి, సురేష్, శంకర్ తదితరులు దగ్గరుండి దహన సంస్కారాలు పూర్తిచేశారు.

నేటినుంచి సోషల్ ఆడిట్



మాట్లాడుతున్న డ్వామా ఏపీడీ లవరాజు

నరసన్నపేట: మండలంలో 2022-23లో వెచ్చించిన ఉపాధి నిధుల వినియోగంపై సోషల్ ఆడిట్ జరగనుందని, దీనిని బాధ్యతగా చేపట్టాలని డ్వామా ఏపీడీ, ఉపాధి విజిలెన్స్ ఆఫీసర్ లవరాజు అన్నారు. మండలంలో శనివారం నుంచి 16వ విడత సోషల్ ఆడిట్ జరగనుందన్నారు. స్థానిక వెలుగు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సోషల్ ఆడిట్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ పద్ధతులను వివరించారు. పంచాయతీ రాజ్, గృహనిర్మాణ శాఖ, ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖల ద్వారా ఉపాధి నిధులు వెచ్చిస్తే వాటికి సంబంధించిన రికార్డులు సోషల్ ఆడిట్ సిబ్బందికి వెంటనే ఇవ్వాలన్నారు. ఎంపీపీ ఆరంగి మురళి మాట్లాడుతూ సమన్వయంతో సోషల్ ఆడిట్ పూర్తిచేయాలని, గ్రామ సభలు సక్రమంగా నిర్వహించి అక్కడే చాలా మేరకు నిధుల వివరాల లెక్క తేల్చాలని సూచించారు. ఎంపీడీఓ బి.మధుసూదనరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజాపు అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.